www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
24 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ పాలనతో బీసీ అభివృద్ధి : కోట నీలిమ

3



## 'సీపీఎం గెలుపు అనివార్యం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజా, కార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన సీపీఎం అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు.

3



## పీర్జాదీగూడ మేయర్ వెంకట్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై మేడిపల్లి పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.

3



## ప్రజల కోసం నీలం మధు పది భరోసాలు

- మేనిఫెస్టో విడుదల చేసిన నీలం మధు
- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా రూపకల్పన
- రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి పెద్ద పీట

5



# మాకు ఢిల్లీలో బాసు ఉండడు ప్రజలే బాసులు

### రాయి ఏదో..రత్నం ఏదో తెలుసుకుని ఓటేయాలి

- రాబోయే ఐదు సంవత్సరాల భవిష్యత్తు ప్రజల చేతుల్లో ఉంది
- త్వరలో మెట్రో రైలు విస్తరణ జరగబోతుంది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**పటాన్ చెరు-విశాలభారతి :** మాకు ఢిల్లీలో బాసు ఉండడు.. ప్రజలే మాకు బాసులని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. రాయేదో, రత్నమేదో ప్రజలు తెలుసుకొని ఓటు వేయాలని ఆయన కోరారు. రాబోయే ఐదు సంవత్సరాల భవిష్యత్తు ప్రజల చేతుల్లో ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.
గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాక ముందు తలసరి ఆదాయంలో 19 స్థానంలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం దేశంలో తలసరి ఆదాయం నంబర్ వన్ స్థానంలో ఉన్నామన్నారు. అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుంటామని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని, తెలంగాణలో మళ్ళీ బిఆర్ఎస్ వస్తే ఖచ్చితంగా అసైన్డ్ భూములను క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యం అధికంగా ఉంటుండే, ప్రస్తుతం ఆ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేశామని అన్నారు. విదేశి కంపెనీలు, ఐటీ కంపెనీలు హైదరాబాద్ కు వస్తున్నాయని తెలిపారు. మానవీయ కోణంలో నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పటాన్ చెరులో గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపిస్తే స్థానిక ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుందని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఇస్నాపూర్ వరకు మెట్రో లైన్ విస్తరణ జరగబోతున్నట్టు ప్రకటించారు. పటాన్‌చెరులో పరిశ్రమల కాలుష్యం వల్ల కాంగ్రెస్ పాలనలో ఎటువంటి నీళ్లు తాపారు, ఎలాంటి జబ్బులు వచ్చేవి, ఎలాంటి చర్మ వ్యాధులు వచ్చేవి, నేడు సొంత రాష్ట్రంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి రోజు పరిశుభ్రమైన నీళ్లు అందిస్తున్నాం అన్నారు. ఇప్పుడు ఆ జబ్బుల బాధ, రోగాల బాధ తప్పిందని, కార్మికుల అవసరాల కోసం 350 పడకల ఆస్పత్రికి శంకుస్థాపనం చేశామన్నారు. నిర్మాణంలో ఉందని కేసీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, సపాన దేవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసీఆర్ రైతు బాంధవుడు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు బీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ ని పొగిడారు,ఆయన చేపట్టిన పథకాలు,కార్యాచరణతో సస్యశ్యామలంకాగా,తెలంగాణలో పంటలు, కూరగాయలు, దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. షాపూర్ నగర్ రైతు బజార్ అభివృద్ధి కొరకై ఇప్పటికే 2.50 కోట్లతో రెండు

..మిగతా |2| లో

# మక్తా పెద్ద చెరువు మాయం

- చెరువును చెరబట్టిన కబ్జా దారులు
- కబ్జాలతో కుచించుకు పోయిన శిఖం భూములు
- చెరువులో ఐదంతస్తుల భవనం నిర్మాణం
- జిహెచ్ఎంసి,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు
- శేరిలింగంపల్లి మండలం పరిధిలో మాయమవుతున్న చెరువులు,కుంటలు,నాలాలు
- కబ్జాదారులకు అండగా ప్రజాప్రతినిధులు
- చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. శిఖం భూములను విచ్చలవిడిగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు.చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. శేరిలింగంపల్లి మండలంలో

..మిగతా |2| లో



చెరువు ఎఫ్ టి ఎల్ లో నిర్మిస్తున్న నిర్మాణం



కబ్జా కు గురైన మక్త చెరువు

# మక్తా పెద్ద చెరువు మాయం

- **చెరువును చెరబట్టిన కబ్జా దారులు**
- **కబ్జాలతో కుచించుకుపోయిన శిఖం భూములు**
- **చెరువులో ఐదంతస్తుల భవనం నిర్మాణం**
- **జిహెచ్ఎంసి,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు**
- **శేరిలింగంపల్లి మండలం పరిధిలో మాయమవుతున్న చెరువులు,కుంటలు,నాలాలు**
- **కబ్జాదారులకు అండగా ప్రజాప్రతినిధులు**
- **చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. శిఖం భూములను విచ్చలవిడిగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు.చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. శేరిలింగంపల్లి మండలంలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోని దుస్థితి. కబ్జాకోరుల ధన దాహానికి ప్రకృతి సంపద సైతం కరిగిపోతోంది. చెరువులు జలకళను కోల్పోయి బహుళ అంతస్తుల భవనాలకు,వాటి డ్రెయినేజీ లేన్లకు నిలయాలుగా మారాయి.గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల పరిరక్షణ మిషన్ కాకతీయ రూపంలో జరుగుతోంది.అదేవిధంగా నగర పరిధిలోనూ ఓ కార్యాచరణ రూపొందించాం.40 చెరువులను రూ. 441 కోట్లతో మొదటి దశలో అభివృద్ధి చేస్తున్నాం.చెరువు ఎఫ్‌టీఎల్ లోకి కబ్జాలు జరగకుండా కట్టడి చేస్తాం' అని 2018 ఏప్రిల్ 13న నెక్నాంపూర్ చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో చెరువుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఖాళీ జాగాల మాదిరి చెరువుల ఎఫ్ టిఎల్, శిఖం,భూములను ఆక్రమించుకుని రియల్టర్లు,ప్రజా ప్రతినిధులు జోరుగా వ్యాపారాలు చేస్తున్నారు.దీంతో చెరువులు జలకళను కోల్పోయి నివాస యోగ్యాలుగా మారాయి.తాజాగా శేరిలింగంపల్లి మండలం పరిధిలోని మియాపూర్ మక్త మహబూబ్ పేట్ లో సర్వే నెంబర్ 121లో పెద్ద చెరువు ఎఫ్టిఎల్ లో జరిగిన భూకబ్జా ను "విశాల భారతి" వెలుగులోకి తేవడంతో మాక్త మహబుబ్ పేట్ పెద్ద చెరువు కాబ్జా బాగోతం బయటపడింది.ఈ నెల 20 న దర్జాగా కబ్జా అనే కథనంతో మక్త పెద్ద చెరువు కబ్జా బాగోతాన్ని బట్టబయలు చేసినా...అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదు. ఎవరెన్ని చెప్పినా,పత్రికల్లో వరుస కథనాలు వచ్చిన డోంట్ కేర్ అన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నరు.స్థానికంగా అంతటా మక్తా పెద్ద చెరువు లో జరుగుతున్న కబ్జా బాగోతం పై స్థానికంగా తీవ్ర స్థాయిలో చర్చలు,విమర్శలు వెల్లువెత్తుతున్న అవేవీ తమకు తెలియని, సంబంధం లేనీ విషయంగా భావించి ఎన్నికల విధుల్లో క్షణం తీరుగలిగినట్టు వ్యవహరిస్తున్నారు. సదురు కబ్జా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎన్నికల విధులు ఉండటం వల్ల విషయం తమ దృష్టికి రాలేదని బుకాయిస్తూ ఎన్నికల సాకుతో తప్పించుకోవాలని చూస్తున్నారు.

**పత్తలేని నీటి పారుదల శాఖ అధికారులు...**

మక్తా మహబూబ్ పేట్ సర్వే నెంబర్ 121 లోని పెద్ద చెరువు ఎఫ్ టిఎల్ లో జరుగుతున్న ఆక్రమ నిర్మాణాలపై నీటి పారుదల శాఖ అధికారులకుఫిర్యాదు చేసిన పటించుకొలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఈ నళినీ ని "విశాల భారతి" ప్రతినిధి వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా మక్తా పెద్ద చెరువు ఎఫ్ టిఎల్ లో జరుగుతున్న ఆక్రమణ విషయం తమకు దృష్టి కి రాలేదని ఎన్నికల విధుల్లో ఉన్నందున విషయం తమకు తెలియదనీ చెప్తూనే అంతకు ముందు నీటి పారుదల శాఖ ఏఈ పావని సదురు నిర్మాణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కూడా ఆదేశించి పనులు జరగకుండా అడ్డుకున్నారని చెప్పి,మక్తా పెద్ద చెరువు ఎఫ్ టిఎల్ లో ఎలాంటి అక్రమ నిర్మాణం జరగడం లేదని డీఈ నళిని చెప్పడం విస్మయాన్ని కలిగిస్తుంది. అడ్డుకున్నమని చెప్పి వెంటనే అక్కడ ఎఫ్ టి ఎల్ లో ఎలాంటి అక్రమ నిర్మాణం జరగడం లేదని చెప్పడం ఆమెకే చెల్లింది. అధికారుల పొంతన లేని సమాధానాలు పలు అనుమానాలకు బలం చేకూరుతోంది.కాగా విషయంలో అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు జంకుతున్నరో అర్థం చేసుకోవచ్చు.

**మాట్లాడేందుకు సిద్దం లేని చందానగర్ జీహెచ్ఎంసి సర్కిల్ -21 ఏసిపి..**

మక్తా మహబూబ్ పేట్ లో సర్వే నెంబర్ 121 లోని పెద్ద పెద్ద ఎఫ్ టి ఎల్ లో జరుగుతున్న ఆక్రమ నిర్మాణం విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి సదురు చందానగర్ సిర్కిల్ 21 అసిస్టెంట్ సిటీ ప్లానర్ అధికారి రాజశేఖర్ ను విశాల భారతి వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా అతను కూడా యధావిధి గా తాను సైతం ఎన్నికల విధుల్లో ఉన్నందున విషయం తమకు తెలియదని చెప్పారు. కానీ టౌన్ ప్లానింగ్ విభాగంలోనీ కింది స్థాయి అధికారులు,సిబ్బంది, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు తెలియకుండా మ్యానేజ్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనేది క్లియర్ కట్ గా తెలుస్తోంది.

**అధికారుల తీరుపై ఆరోపణలు..**

శేరిలింగంపల్లి మండలం పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆరోపణలకు దారి తీస్తున్నది. కబ్జా,ఆక్రమణ జరిగిందని చెబుతున్న వారు చర్యలు తీసుకోవడానికి మాత్రం వెనుకాడుతున్నారు. చెరువు, కుంటలు,నీటి వనరుల కబ్జాలతో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణ ఇలా అన్ని విషయాల్లో ఇదే తీరు అవలంబిస్తున్నారు.121 సర్వే నెంబర్‌లో దాదాపు రూ.4 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు రెవెన్యూ అధికారులు నాలుగు నెలల క్రితమే వెల్లడించారు.త్వరలోనే నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు కూడా. కానీ ఇంత వరకు అటువైపు వెల్లింది లేదు.అక్రమార్కులకు అధికారులు భయపడుతున్నారా..? లేదా పరోక్షంగా ఆక్రమణలను దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారా..? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అవినీతి, అక్రమాలపై స్థానికంగా పెద్ద చర్చ జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి.అయితే కొత్తగా బాధ్యతలు తీసుకున్న తహశీల్దార్ శ్రీనివాస్ రావు మక్తా పెద్ద చెరువు ఆక్రమణ పై దృష్టి సారించి,అక్రమార్కుల ఆటలు కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

**శేరిలింగంపల్లి లో జరుగుతున్న ఆక్రమణలు...**

**దుర్గంచెరువు సైతం కబ్జా**

మాదాపూర్‌లోని దుర్గం చెరువు ఒకప్పుడు 180 ఎకరాల విస్తీరణంలో ఉండగా ప్రస్తుతం సుమారు 130 ఎకరాలు మాత్రమే మిగిలింది. 50 ఎకరాల చెరువు స్థలం కబ్జాకు గురైంది. ఈ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో పలు కాలనీలు ఏర్పడి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు.గొలుసు కట్టుచెరువులకు ప్రసిద్ధి గాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత రెండున్నర దశాబ్దాలుగా చెరువులన్నీ కొంచెంకొంచెంగా ఆక్రమణలతో కుచించుకు పోయాయి. దీంతో చెరువుల చుట్టు ఆకాశ హార్మ్యాలను తలపించే రీతిలో బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. శిఖం భూముల్లో పేదల బస్తీలు వెలిశాయి. దీంతో రోజురోజుకు భూ గర్భజలాలు అడుగంటుకుపోయి తాగునీరు కరువైంది. ఇలా కబ్జాల కథ చెప్పుకుంటూ తరగని గనిగా మారింది.

**ఇంతకూ చర్యలు తీసుకుంటారా....?**

మక్తా పెద్ద చెరువు ఎఫ్ టిఎల్, శిఖం భూముల్లో కబ్జా చేసి అక్రమంగా నిర్మిస్తున్న సదురు నిర్మాణ దారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు కొమ్ము కాస్తున్నారని.. ఎలాంటి అనుమతి లేకుండా కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న ఆక్రమణ దారులు,నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు ఉన్నాయంటూ తప్పుడు పత్రాలు సృష్టించి,ఆక్రమ నిర్మాణాన్ని సక్రమ పద్ధతిలో నిర్మిస్తున్నాం అంటూ బెదిరిస్తున్నరని స్థానికులు వాపోతున్నారు. ఇంతలా బరితెగించి వ్యవహరిస్తూ రెచ్చిపోతున్న అక్రమార్కులపై అసలు చర్యలు తిసుంకుంటారా లేక మరో సాకు చెప్పి కాలం వెళ్ళదీస్తారా సంబంధిత అధికారులు ఏవిధంగా స్పందిస్తారో మరో కథనంలో వేచి చూద్దాం ...!



# కేసీఆర్ రైతు బాంధవుడు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్,విశాలభారతి: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు భీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు సీఎం కేసీఆర్ ని పొగిడారు,ఆయన చేపట్టిన పథకాలు,కార్యాచరణతో సస్యశ్యామలంకాగా,తెలంగాణలో పంటలు, కూరగాయలు, దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. షాపూర్ నగర్ రైతు బజార్ అభివృద్ధి కొరకై ఇప్పటికే 2.50 కోట్లతో రెండు భారీ షెడ్లు, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలియజేశారు. రైతుల కోసం, రైతు బాగు కోసం ఇంతలా ఆలోచించి అభివృద్ధి చేసే నాయకుడు సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మధుమోహన్, సిద్దిక్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.







# దొర పాలన పోవాలి,ప్రజా ప్రభుత్వం రావాలి

- **బండి రమేష్**
- **మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి"**

**విశాలభారతి,కూకట్ పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గంలలో బండి రమేష్ ప్రచారం చేశారు. ప్రజల ప్రభుత్వం రావాలి అంటే మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని బండి రమేష్ ప్రజలకు పిలుపులు నిచ్చారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కేపీహెచ్ బి డివిజన్ ధర్మారెడ్డి కాలనీ రోడ్ నంబర్ వన్ ధన లక్ష్మీ సెంటర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు గొట్టు ముక్కల వెంకటేశ్వరావు,డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ మహిళాఅధ్యక్షరాలు రజిత అరుణ మహిళా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పాలనతో బీసీ అభివృద్ధి

- **కోట నీలిమ**
- **మహిళా బిల్లులో బీసీల కోట ఎంత?**

**విశాలభారతి,సనత్ నగర్:** బీసీల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ హామీ ఇచ్చారు. బీసీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మధు గౌడ్ తో కలిసి,డాక్టర్ కోట నీలిమ పాల్గొన్నారు. డాక్టర్ కోట నీలిమ గారు మాట్లాడుతూ.. బీసీల్లో అనేక కులాలకు కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు. బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రత్యేక కేటాయింపులు చేశారని ప్రకటించారు.మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు ప్రత్యేక కోట ఎందుకు ప్రకటించలేదని ఈ సందర్భంగా ఆమె బిజెపి ని ప్రశ్నించారు. డాక్టర్ నీలిమ కు బీసీ లలోని అన్ని సంఘాలు, వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు డాక్టర్ రవీందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే బీసీలు ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పీర్జాదీగూడ మేయర్ వెంకట్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదీగూడ కాంగ్రెస్ పార్టీ నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై మేడిపల్లి పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే గత ఆదివారం నాడు పీర్జాదీగూడ నగర పరిధిలోని ఏవీ ఇన్ఫో ప్రైడ్ లోని 207ఎ ప్లాట్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నగదు డంపు చేశారనే విశ్వసనీయ సమాచారంతో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి,అతని అనుచరులు సాయి జగన్,వెంకటేష్ గౌడ్,శంకర్ రెడ్డి,జావీద్ లు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారాని శ్రీలత బద్రూ నాయక్ అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు పై ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





# బూతులు మాట్లాడితే విజయం సాధించినట్లు కాదు

- **60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారు.**
- **అభివృద్ధి చేసింది బీఆర్ఎస్... అండగా నిలిచింది కేసిఆర్.**
- **ఎన్నికల ప్రచారంలో కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్**

**షాద్ నగర్ ,విశాలభారతి:**తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే. రాష్ట్రం వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మన కళ్ల ముందు కనపడుతుంది.60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారని,అభివృద్ధి చేసేవారిని అడ్డుకోవడం తప్ప ఏపని కాంగ్రెస్ చేయబోదని గ్రామాలలో ప్రచారంకు వచ్చినప్పుడుఇతర పార్టీల నాయకులపై బూతులు మాట్లాడుతూ కాంగ్రెసోల్లు ఎన్నికలలో విజయం సాధించినట్లు భ్రమపడుతున్నారని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు.

గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని సంగెం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.60ఏళ్లలో కాంగ్రెసోళ్ళు ఏమి వెలగబెట్టారని,గ్రామాలకు ఏం చేశారని ఇప్పుడు ఓట్లు అడిగేందుకు ఏ మొహం పెట్టుకుని గ్రామాల్లోకి వస్తున్నారని,అభివృద్ధి ఆగవద్దు, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అంటూ ఆయన అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యమని,మూడో సారి ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని ఆయన కోరారు. రాజకీయాలంటే అభివృద్ధి, ప్రజా సేవ ఉండాలే కానీ నోటికి వచ్చినట్లు పిచ్చికూతలు మాట్లాడటం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో ప్రజా సంక్షేమ కోసం ఎన్నో పథకాలు తెచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు టిఆర్ఎస్ కు పట్టం కట్టబోతున్నారన్నారు. ఇటీవలే ఈ గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటమి భయంతో నోటికి వచ్చిన బూతులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.కనీసం ఎంపీటీసీ గెలవలేని వారు కూడా ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం విడ్డూరకరమైన విషయమన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. నవంబర్ 30న ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కోట్లాది రూపాయలు గ్రామం కోసం ఖర్చు చేశారన్నారు. కొంతమంది అవకాశవాద రాజకీయాలు చేసి తిన్నింటి వాసాలు లెక్కపెట్టారని, ఎవరి పాపం వారి వెంటే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కేశంపేట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు వేణు గోపాలాచారి, కృష్ణయాదవ్, తిరుమలేష్ గౌడ్, యాదయ్య తోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 12 డివిజన్ ఇంద్రానగర్ కాలనీలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి వజ్రెష్ యాదవ్ గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 12వ, డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ మరియు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఇరువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు దక్కాల్సిన డబల్ బెడ్రూంలో ఇవ్వకుండా వాళ్ల పార్టీ కార్యకర్తలకు పంచుకోవడం మరియు కొత్త రేషన్ కార్డులు మంజూరి చేయక పోవడం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్నటువంటి 6 గ్యారంటీలను తప్పకుండా పేద ప్రజలకు చెందుతాయని తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లక్ష్మీ, యాదమ్మ, స్వరూప, మాధవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'సీపీఎం గెలుపు అనివార్యం'



**తుర్కయంజాల్, విశాలభారతి:**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజా, కార్మిక సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన సీపీఎం అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. సీపీఎం విజయాన్ని కాంక్షిస్తూ తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. యంజాల్ నుంచి కమ్మగూడ, రాగన్నగూడ, ఇంజాపూర్, తొర్రూర్, మునగనూరు, కోహెడ, సంఘీ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అంతకుముందు తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపాలిటీ సీపీఎం కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అభ్యర్థికే ఓటు వేయాలన్నారు. తుర్కయంజాల్ లాంటి పట్టణ ప్రాంతంలో అనేక మంది ప్రజలు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పనిచేసే వారికే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి.జగదీశ్, జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నర్సింహ, ఆలంపల్లి నర్సింహ, సీహెచ్ జంగయ్య, కె.జగన్, పి.అంజయ్య, కీసర నర్సిరెడ్డి, అల్వాల రవికుమార్, సీపీఎం మున్సిపల్ నాయకులు ఎం.సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, కొండిగారి శంకర్, జె.ఆశీర్వాదం, ఎన్.యాదయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, మహిళా సంఘం నాయకులు సుమలత, శారద, వరలక్ష్మి, పీఎన్ఎం నాయకులు శారద, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# మరోసారి సేవ చేసే అవకాశం కల్పించండి

- **అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు**
- **కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధికి పట్టం కడుదాం**
- **మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు**
- **హఫీజ్ పేట్ డివిజన్ లో గాంధీ ప్రచారంలో దండులా బిఆర్ఎస్ శ్రేణులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలుపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్,సాయి నగర్, యూత్ కాలనీ, ఓల్డ్ హాఫిజ్ పేట్ లలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్, సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజల



నుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు, రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్ర లో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వాల్లకి సినిమా చూపిస్తా

- **బోడుప్పల్ 13 వ డివిజన్లో మల్లా రెడ్డి పర్యాటన.**
- **కాంగ్రెస్ నాయకులపై విరుచుకు పడిన మల్లన్న**
- **13 వ డివిజన్ ను దత్తత తీసుకుంటా**



**బోడుప్పల్ ,విశాలభారతి:** మంత్రి మల్లా రెడ్డి మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ గౌతంనగర్ లో బుదవారం పర్యటించి సంచలన వాఖ్యాలు చెసారు. తను అవతారపురుషుడిని అంటూ దేవుడు తనను మోసం చేసిన వారిని ఖతం చేయమన్నాడు అంటూ ఘాటు వాఖ్యాలు చెసారు. బైట్ 1 మల్లా రెడ్డి మీడియాతో మాట్లాడారు. వాయిస్ ఓవర్ 2, ఫేడరేషన్ చైర్మెన్ ముసుగులో రాపోలు రాములు పట్టాదారులను మోసం చేస్తు అన్యాయంగా అమాయకుల నుండి ప్లాట్లు తీసుకుని దోంగ రిజిస్రెషన్లు చూపిస్తూ లక్షలకు ప్లాట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు మోసగాళ్ళని విమర్శించారు. గౌతంనగర్ ను దత్తత తీసుకుంటా ..ఓడిన గెలిచిన మీతోనె ఉంటా,మీకు సేవచేస్తా అన్నారు. మల్లా రెడ్డిని ఓడించె సత్తా ఎవ్వరికి లేదని అన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి నంబర్లు ఇప్పిస్తా అన్నారు.



# గచ్చిబౌలి లో 5 కోట్ల నగదు సీజ్

- **ఎన్నికల వేళ ఐదు కోట్ల నగదు పట్టివేత**
- **తనిఖీలు ముమ్మరం చేసిన అధికారులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఇక పోలింగ్‌కు కేవలం వారం రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున నగదు పట్టుబడింది. నవంబర్, 23 తెల్లవారి 4 గంటల సమయంలో బొటానికల్ గార్డెన్ నుంచి చిరాక్ పబ్లిక్ స్కూల్ వైపు వెళ్తున్న వైట్ కలర్ మారుతీ బ్రీజా కారును ఆపి తనిఖీలు నిర్వహించారు. టీఎస్ 02 ఈవై 2678 రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ కలిగిన వాహనంలో ఎలాంటి లెక్కలు, ఆధారాలు చూపకుండా ఐదు కోట్ల నగదును తీసుకెళ్తున్న (డి. సంతోష్, నరేష్, సంపత్) ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఐదు కోట్ల నగదుతో పాటూ వాహనాన్ని సీజ్ చేశారు పోలీసు అధికారులు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఓ ప్రముఖ వ్యాపారవేత్తకు సంబంధించినదిగా గుర్తించి అక్రమంగా తరలిస్తున్న నగదును ఐటీశాఖకు అప్పగించారు.



# ఓయూలో స్టడీ అబ్రాడ్ ఫెయిర్ కు విశేష స్పందన

**సికింద్రాబాద్, విశాలభారతి:** హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్, (HCDC) ఉస్మానియా యూనివర్సిటీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ & కెరీర్స్ ఫోరమ్ (GECF) సహకారంతో గురువారం ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల లో "స్టడీ అబ్రాడ్ ఫెయిర్"ను నిర్వహించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రో.ఆర్.లింబాద్రి, సీనియర్ ప్రొఫెసర్ ఓయూ రిజిస్ట్రార్ పి.లక్ష్మీనారాయణ, సీనియర్ ప్రొఫెసర్ ఓయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఓయూ ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాం వెంకటేష్ , హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రో.సివి.రంజని కోఆర్డినేటర్ ప్రో.పి.మురళీ దర్ రెడ్డి, హెచ్‌సిడిసి, శ్రీ లక్ష్మీ నారాయణన్, సెక్రటరీ జిఇసిఎఫ్ పాల్గొన్నారు. 5 దేశాలలోని 39 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు యు ఎస్ కె,యూకే, కెనడా, ఆస్ట్రేలియా మరియు ఫ్రాన్స్, ఫ్యాకల్టీ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి 800 మంది విద్యార్థులు పైగా విద్యార్థులు ఫెయిర్ లో పాల్గొన్నారు.ఫెయిర్‌కు హాజరైన విశ్వవిద్యాలయ ప్రతినిధులతో ఇంటరాక్ట్ చేయడం ద్వారా విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న విభిన్న అధ్యయనాల గురించి తెలుసుకోవడానికి ఈ గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులను కోరారు. వాణిజ్యం, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఆర్ట్స్ & సోషల్ సైన్సెస్, సైన్సెస్ మొదలైన అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ



ఫెయిర్‌లో ప్రయోజనం పొందవచ్చు అన్నారు. "స్టడీ అబ్రాడ్ ఫెయిర్". నేటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథి సీనియర్ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. ఓయూ తన చిరునామాలో వీసా పొందడం మరియు విదేశాలలో వివిధ ఎంపికలు పొందడం కోసం విద్యార్థులకు అనేక విలువైన చిట్కాలను అందించారు. గౌరవ అతిథి సీనియర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ప్రిన్సిపాల్,ఓయూ ఈ ఫెయిర్‌ను నిర్వహించినందుకు మానవ మూలధన అభివృద్ధి కేంద్రం (HCDC) మరియు GECF మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉచిత IELTS శిక్షణను అందించిన GECFని అభినందించారు.ముఖ్య అతిథి సీనియర్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ఈ అద్భుతమైన చొరవ కోసం HCDC & GECFని అభినందించారు. ఆయన ప్రసంగిస్తూ ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నారని పేర్కొన్నారు.



# పిర్జాదిగూడలో టిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..

- **హస్తం గూటికి దర్గా దయాకర్ రెడ్డి ప్రధాన అనుచరులు.**
- **అదేబాటలో త్వరలో మరికొందరు**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్టార్ క్యాంపెయిన్ లో ఉన్న దర్గా దయాకర్ రెడ్డికి బిగ్ షాకిచ్చారు ఆయన అనుచరులు.ఆయన అనుచరులుగా పేరున్న చింతల నరసింహ రెడ్డి,కాటపాక కుమార్,పీర్జాదీగూడ నగర మాజీ అధ్యక్షుడు కొల్తూరి కుమార్,బొట్టుమంచి సునీల్,విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ చారిలతో పాటు మరికొందరు బీఆర్ఎస్ నాయకులు గురువారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లారెడ్డి దగ్గర గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు.అవమానాలు ఎదుర్కొలేకనే పార్టీని వీడుతున్నామని వారు తెలిపారు.పీర్జాదీగూడ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీకి నగర అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి అనుచరులు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి బాటలోనే మరికొందరు ప్రదాన నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది.బీఆర్ఎస్ పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు,ఒంటెద్దు పోకడలే కారణమని అంటున్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పోరేటర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు

**కండువా పార్టీలోకి ఆహ్వానించిన చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్**

**మేడ్చల్ ,విశాలభారతి:**మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు ఐనబోయిన బాలకృష్ణ యాదవ్, సయ్యద్ ఉమ్మర్, మహ్మద్ వాహెద్, పెంజర్ల రమేష్ యాదవ్, మహ్మద్ హైమద్, కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమక్షంలో ఐనబోయిన బాలకృష్ణ యాదవ్, సయ్యద్ ఉమ్మర్, మహ్మద్ వాహెద్, పెంజర్ల రమేష్ యాదవ్, మహ్మద్ హైమద్ లకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కాడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో ను వివరిస్తూ డోర్ టూ డోర్ స్టికర్స్ అంటిస్తూ.. కారు గుర్తుపై ఓటు వేసి చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కాడే నాగేందర్ కురుమ, మొలంగిరి విజయ్ కుమార్ చారి మహ్మద్ అజర్, పెంజర్ల సాయి యాదవ్, నాగరాజు, షేక్ అన్ను, నాని, చింటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం నీలం మధు పది భరోసాలు

- **మేనిఫెస్టో విడుదల చేసిన నీలం మధు**
- **అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా రూపకల్పన**
- **రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి పెద్ద పీట**
- **ఆరోగ్యం, విద్య అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు**
- **సుపరిపాలన, మౌళిక వసతుల కల్పన పై శ్రద్ధ**
- **ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తా**
- **బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**





**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టబోయే పనుల కోసం నీలం మధు ముదిరాజ్ 'నీలం మదన్న పది భరోసాల' పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా ఈ మ్యానిఫెస్టో రూపకల్పన చేశారు. ముఖ్యంగా రైతులు, మహిళలు యువత, నిరుద్యోగులకు ఉపాధితో పాటు ప్రతి ఇంటికి సంక్షేమం, ఆరోగ్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి మ్యానిఫెస్టో రూపొందించారు. గురువారం చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన తాను అన్ని రకాల సమస్యలను, కష్టాలను చూసి స్వశక్తితో ఎదిగానన్నారు. పేదింటి బిడ్డగా ప్రజల కష్టాలు స్వయంగా తెలుసని, ప్రజల కష్టాలు తీర్చడానికి ఈ మ్యానిఫెస్టో తయారు చేశామన్నారు. మీ ఇంటి బిడ్డ మీ ఇంటి గుమ్మంలో పేరుతో నిర్వహించిన పాదయాత్రలో ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నానని, ప్రజల కోరిక మేరకు ప్రజాభిష్టానికి అనుగుణంగా మేనిఫెస్టో రూపొందించమన్నారు. ఈ పది భరోసాలతో ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, ఉపాదితో పాటు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పని చేసే కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. ముఖ్యంగా పటాన్ చెరు ప్రాంతంలో గుండాగిరిని పూర్తిగా అణచి వేయడంతో పాటు కమిషన్లు లేని పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలంతా ఒకసారి తనకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేను మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి ఒక్కటి నెరవేరుస్తానని స్పష్టం చేశారు. గుడ్ మార్నింగ్ పటాన్ చెరు పేరుతో ప్రజల వద్దకు వెళ్లి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తాను ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోయినా ప్రజలు తనను నిలదీయవచ్చన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాటిమాటికి అవినీతి నిరూపించాలని సవాల్ విసురుతున్నాడని, చిట్కుల్లో సర్వేనెంబర్ 309లో 2004లో వెంచర్ పూర్తయి ఇండ్లు నిర్మించిన స్థలాన్ని పక్కనున్న దేవాదాయ స్థలం చూపి కాజేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ స్థలానికి సంబంధించి వ్యవసాయ పట్టా పాస్ పుస్తకం మ్యుటేషన్ మీ కుటుంబ సభ్యుడి పేరు వచ్చింది వాస్తవమా కదా, ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. అమీన్ పూర్ లో సర్వేనెంబర్ 1001 నుంచి 1056 తో పాటు పటేల్ గూడాలోనీ అనుచరుల భూభాగోతం, మాంబాపూర్ లో వందల ఎకరాల భూ కబ్జా విషయాలు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సభ సాక్షిగా పోటీ నుంచి తప్పుకుంట అన్న ఎమ్మెల్యే తన మాట నిలబెట్టుకోవాలని సవాలు విసిరారు. పటాన్ చెరు ప్రజలు తెలివైన వారిని ఈ అవినీతి బాగోతాలు చేసిన ఎమ్మెల్యేని ఈ దఫా ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని చెప్పారు. ప్రజలంతా ఒకసారి ఆలోచించి అవకాశం కల్పిస్తే తాను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు పటాన్ చెరు నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.







# కుత్బుల్లాపూర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

- **కూన శ్రీశైలం గౌడ్**
- **ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు, బిజెపి ఎంపీ రవి కిషన్**

కుత్బుల్లాపూర్, విశాలభారతి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధిలోని ఎన్ఎల్ బి నగర్, వివేకానంద్ నగర్, శ్రీనివాస్ నగర్, రోడమేస్త్రి నగర్, వల్లభాయ్ పటేల్ నగర్లలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, గోరఖ్ పూర్ పార్లమెంట్ సభ్యులు రవికిషన్ తో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మరొకసారి బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని,పుట్టిన పసిబిడ్డ మీద లక్షల రూపాయల అప్పు చేసిన ఘనత కేసీఆర్ ది అని పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే గ్యారెంటీ లేదని,వారి స్కీములకు కూడా గ్యారెంటీ లేదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓటేసినట్టేనని అన్నారు. పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తనదని, బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తానని కూన శ్రీశైలం గౌడ్ ప్రజలకు భరోసా కలిపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని, బస్తీ దవాఖానల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అని అన్నారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.రవి కిషన్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణకు కోట్లాది రూపాలు కేటాయించి అభివృద్ధి పనులు చేసిందని, రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తే నిజమైన బంగారు తెలంగాణగా మారుస్తుందని అన్నారు. కుత్బుల్లాపూర్ లో బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ ను గెలిపించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.




# మన బతుకులు బాగుపడాలంటే..
# కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

- **మాయ మాటల తప్ప కేసీఆర్ చేసిందేమీ లేదు**
- **అసమర్ధ నాయకులను ఇంటికి పంపాలి**

**విశాలభారతి,కూకట్ పల్లి:**

కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అభ్యర్థి బండి రమేష్ లక్మాదేవి ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని ప్రజలకు హామీ ఇచ్చారు.రమేష్ సతీమణి లకుమాదేవి సతి సమేతంగా అయ్యప్ప స్వామీ గుడిలో పూజలు చేసి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం గా ఇంటింటికి ప్రచారం చేశారు. కూకట్ పల్లి డివిజన్ లో చేపట్టిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, మహిళలు మంగళ హారతులతో దీవించారు. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలి రావడం కాంగ్రెస్లో జోష్ నింపింది . కెసిఆర్ సర్కార్ చేతకానితనం తో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బీఆర్ఎస్



పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాననడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు కేసీఆర్ వి కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. మాధవరం కృష్ణారావు పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ పార్టీని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని పట్టుదలగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. రూ 500కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండి చదువుకునే యువకులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. నిజమైన అభివృద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టి.పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారికి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యత నేను తీసుకుంటాను అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టు ముక్కల వెంకటేశ్వరావు, నాగరాజు, మహిళా నాయకులు రమాదేవి, సరోజిని,కవిత రమేష్, మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్‌లో జోరుగా బీజేపీ ప్రచారం

- **కాలనీల్లో కలియతిరుగుతున్న కాషాయం దండు**
- **సామ రంగారెడ్డి వెంట నడుస్తున్న జనం**

**ఎల్బీనగర్ , విశాల భారతి:** ఎల్బీనగర్ లో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాషాయం దండు కాలనీల్లో కలియతిరుగుతూ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. గురువారం మన్సూరాబాద్, కొత్తపేట డివిజన్‌లలో ప్రచారం కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, నాయికోటి పవన్‌కుమార్‌లతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద వాకర్స్‌ను కలసి ఓట్లను అభ్యర్థించారు. కొత్తపేట డివిజన్‌లోని భరత్‌నగర్, శివమ్మనగర్, అంబేద్కర్‌నగర్ తదితర కాలనీల్లో పర్యటించారు. ఈ కార్యక్రమాల్లో మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, కడారి యాదగిరి యాదవ్, కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రాజేష్, రాజునాయక్, శివాజీనాయక్, స్వామి, శ్రీకాంత్, బాలు, మల్లేష్‌యాదవ్, రవినాయక్, కోర్లపల్లి స్వామి, అంబాల మల్లేష్, మధుగౌడ్, సుందరనారాయణ, గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డైనమిక్ లీడర్ కి పట్టం కట్టండి: శ్రీ గణేష్

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్:** డమ్మీ లీడర్ కావాలా? డైనమిక్ లీడర్? కావాలని బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో చట్టసభల్లో నియోజకవర్గ సమస్యలపై చర్చించేందుకు అవకాశం కల్పించిన, కంటోన్మెంట్ నియోజకవర్గ సమస్యలు ఏ రోజు తెరమీదికి రాకపోవడం శోచనీయమని శ్రీ గణేశ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఆయన మీడియతో మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థి లాస్య నందిత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల పై దుమ్మెత్తారు, ఒకరు మాట్లాడే పరిస్థితి లేదు ఆ పక్కనున్న నేతలే మాట్లాడుతారు తప్ప స్వతగా తను మాట్లాడే నాయకురాలు కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నియోజకవర్గం ఎక్కడ ప్రారంభమవుతుంది ఎక్కడ పై ఎండ్ అవుతుందో అన్న కనీస అవగాహన లేదని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ ప్రజల్లో నిలిచిన తనకు ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అందరికీ న్యాయం జరిగేలాగా ప్రధాని నడి నరేంద్ర మోడీ తీసుకున్న సబ్కా సాస్, సబ్కా వికాస్ నినాదంతో కంటోన్మెంట్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని శ్రీ గణేష్ ప్రజలకు హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నగేష్ ఆ పార్టీని వీడి శ్రీ గణేష్ సమక్షంలో బిజెపిలో చేరారు.

**బీసీ లకు అన్యాయం చేసిన వారికీ ఓట్ల తో**



**సమాధానం: పిట్ల నగేష్**

అధికార పార్టీలో ముదిరాజులకు అన్యాయం చేశారని కనీసం ఒక్క సీటైనా ముదిరాజ్ లకు ఇవ్వకుండా మోసం చేశారని ఆయన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బీసీ శక్తి సంఘం పిట్ల నగేష్ ఆరోపించారు. బీసీలను ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటున్నారు తప్ప, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం ఇవ్వడం లేదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని బిజెపి మాట ఇవ్వడం, అత్యధిక సంఖ్యలో అభ్యర్థులను బీసీలుగా పోటీల్లో నిలబెట్టడం శుభపరిణామం అని అన్నారు. గత 15 ఏళ్లుగా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల సేవ చేస్తున్న శ్రీ గణేష్ కు మద్దతుగా బిజెపిలో చేరినట్లు వివరించారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలంటే బిజెపి అధికారంలోకి రావలసిన అవసరం ఉందని అర్థం చేశారు.బిజెపితో కంటోన్మెంట్ ప్రజలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.



# కూకట్ పల్లి బీఆర్ఎస్ లో మైనార్టీల చేరికలు

**విశాలభారతి,కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం బోయినపల్లి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు నాయకులు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మొత్తం నరసింహ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు దండగల అశోక్ తో పాటు పలువురు మైనార్టీలు 50 కూటికి చేరడం సంతోషకరమని ఎమ్మెల్యే వివరించారు. డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ చెరువుతో పార్టీలో చేరికలు జరిగాయని భవిష్యత్తులో మరిన్ని చేరికలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా క్యాడర్ బలహీన పడిందని తిరిగి పటిష్టం చేసేందుకు ఈ చేరికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి గులాబీ గుడికి చేరినట్లు స్థానికులు వివరించారు. సుమారు 50 మంది పైచిలుకు మైనారిటీలు టిఆర్ఎస్ లో చేరడం ప్రత్యేకం. ఈ కార్యక్రమంలో స్థానిక లీడర్లు కార్యకర్తలు, మైనారిటీలు తదితరులు పాల్గొన్నారు.